# PECET-2013

## వ్యాయామవిద్య ప్రవేశ పరీక్ష

## విద్యాసంవత్సరము 2013-2014

## ఆంధ్రప్రదేశ్ లోని యు.జి.డి.పి.ఎడ్(2 సం॥ లు),

## బి.పి.ఎడ్ (1సం॥ ము) కోర్సులలో ప్రవేశనిమిత్తం

## ముఖ్యసూచనల పత్రము

(ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి తరపున)

నిర్వహించువారు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము**

**నాగార్జున నగర్-522510**

**గుంటూరు జిల్లా**

**ఆంధ్రప్రదేశ్**

---

**షెడ్యూలు:**

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకై ప్రారంభ తేదీ. 05-03-2013,

ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేయుటకు గడువు ముగింపు తేదీ.18-04-2013,

పరీక్షతేదీలకు, హాల్‌టిక్కెట్లకు, ఫలితములకు, వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశ పద్ధతికి, యితర వివరములకు ఈక్రింది వెబ్‌సైట్‌ల ను దర్శించండి

**http://nagarjunauniversity.ac.in**

**www.appecet.org**

# వ్యాయామ విద్యలో కోర్సులకై ప్రవేశపరీక్ష
# ముఖ్యసూచనలు

యు.జి.డి.పి.ఎడ్ (2 సం॥లు), మరియు బి.పి.ఎడ్ (1సం॥ ము) కోర్సులలో ప్రవేశమునకై **Physical Education Common Entrance Test (PECET-2013)** గా వ్యవహరింపబడుతున్న పరీక్షను 2013-14 విద్యాసంవత్సరముకు గాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము వారు నిర్వహించుచున్నారు. **Common Entrance Test** ద్వారా వ్యాయమ విద్యాకోర్సులలో ప్రవేశానికి ఇది దరఖాస్తు.

## I. PECET-2013: వివరములు

1. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తును ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే దరఖాస్తు చేయవలెను.
2. ఆన్ లైన్ దరఖాస్తు మరియు రిజిస్ట్రేషన్ రుసుము రూ.350/-
3. ఆన్‌లైన్ పద్ధతి ద్వారా దరఖాస్తు చేసుకొనే చివరి తేదీ: 18-04-2013
4. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము, నాగార్జున నగర్,గుంటూరు నందు పరీక్షను నిర్వహించెదరు. పరీక్ష తేదీ, సమయము, హాల్‌టికెట్ పై నిర్దేశింపబడును. అభ్యర్థులు తమ పరీక్షతేదీని, సమయమును, అభ్యర్థులు తమ హాల్‌టికెట్‌ను ఈ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చును **(http://nagarjunauniversity.ac.in)** .

   అభ్యర్థులు పరీక్ష సమయమునకు 1/2 గంట ముందుగా హాజరు కావలయును. పరీక్ష రెండు విభాగములలో నిర్వహించబడుతుంది.

   ఎ) శరీర ప్రావీణ్య పరీక్ష (బి) ఒక గేమ్ నందు ప్రతిభాసామర్థ్యములు

## II. PECET-2013: ప్రవేశానికి అర్హతలు

**ఎ)** 1. అభ్యర్థి భారతపౌరుడై ఉండవలెను.

2. అభ్యర్థులు ఆంధ్రపదేశ్ రాష్ట్రమునకు చెందిన వారై యుండవలెను. అభ్యర్థులు స్థానిక / స్థానికేతర యోగ్యత ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ (రెగ్యులేషన్స్ ఆఫ్ ఎడ్మిషను) ఉత్తర్వులు,1974 మరియు తదుపరి సవరణలుకు లో బడియుండవలెను.

3. ఈ కోర్సు చేయుటకు ఫిజికల్ ఫిట్‌నెస్ కలిగియుండవలెను.

**బి) <u>బి.పి.ఎడ్.కోర్సు</u>:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చే గుర్తించబడిన ఏ విశ్వ విద్యాలయము నుండైనా పట్టభద్రులై ఉండాలి లేదా డిగ్రీ మూడవ సం॥ము పరీక్ష వ్రాసిన వారై యుండాలి. 01-07-2013 నాటికి 19సం॥లు వయస్సు పూర్తిచేసుకున్న వారై యుండాలి. కౌన్సిలింగ్ రోజున డిగ్రీ ఉత్తీర్ణతధృవ పత్రమును విధిగా సమర్పించవలెను.

**సి) <u>యు.జి.డి.పి.ఎడ్ (2 సం॥లు) కోర్సు</u> :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చే గుర్తించబడిన ఇంటర్ మీడియట్ కోర్సు మరియు తత్సమానమైన కోర్సు నందు ఉత్తీర్ణత గాని, లేదా హాజరైగాని యుండవచ్చును. 01-07-2013 తేదీ నాటికీ 16సం॥ల వయస్సు పూర్తి అయి ఉండవలెను. కౌన్సిలింగ్ నిర్వహింపబడే రోజున ఇంటర్మీడియట్ మరియు తత్సమానమైన కోర్సు నందు ఉత్తీర్ణత ధృవపత్రము తప్పనిసరిగా తీసుకొని రావలెను.

సర్వీసునందున్న వ్యాయమ ఉపాధ్యాయులు బి.పి.ఎడ్ లేదా యు.జి.డి.పి.ఎడ్ (2 సం॥లు) కోర్సులలో ప్రవేశానికై PECET కన్వీనరు నిర్వహించే పరీక్షకు హాజరుకానవసరము లేదు. తమ జిల్లా విద్యాశాఖాధికారిద్వారా డైరెక్టరు, స్కూలు ఎడ్యుకేషన్ హైద్రాబాద్ వారికి దరఖాస్తు పెట్టు కొనవలెను. డైరెక్టరు, స్కూలు ఎడ్యుకేషన్ హైద్రాబాద్ వారు అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసి కళాశాలలకు పంపుదురు.

**<u>గమనిక</u> :** డీమ్డ్ లేదా ప్రైవేటు విశ్వవిద్యాలయాల నుండి దూర విద్యాపద్ధతిద్వారా పట్టభద్రులైన వారు, తమకోర్సులు UGC, దూరవిద్యామండలి మరియు AICTE వారిచే గుర్తింపు పొందియుండవలెను.

## III. PECET-2013: పరీక్షా విధానము

**బి.పి.ఎడ్ మరియు యు.జి.డి.పి.ఎడ్ (2 సం॥లు) కోర్సులలో ప్రవేశ పరీక్ష వివరములు :**

పై కోర్సులలో అర్హత పొందటానికి రెండు విభాగములలో పరీక్ష నిర్వహించబడును ఎ) శరీర ధారుఢ్యప్రావీణ్య పరీక్ష (బి) ఒక గేమ్ నందు ప్రతిభాసామర్థ్యముల పరీక్ష

**పరీక్ష వివరములు :**

### ఎ) శరీర ధారుఢ్యప్రావీణ్య పరీక్ష : 400 మార్కులు

PECET కమిటీ వారిచే నిర్ధారించబడిన కన్వర్షన్ మార్కుల పట్టికను అనుసరించి క్రింది అంశములలో మార్కులు యివ్వబడును.

**పురుషులకు**

**ఎ) తప్పని సరి అంశములు**

I. 100 మీ॥ పరుగు - 100 మార్కులు

II. షాట్ పట్టింగ్ (6 Kgs ) - 100 మార్కులు

III. 800 మీ॥ పరుగు - 100 మార్కులు

**మహిళలకు**

**బి) తప్పని సరి అంశములు**

I. 100 మీ॥ పరుగు - 100 మార్కులు

II. షాట్ పట్టింగ్ (4 Kgs ) - 100 మార్కులు

III. 400 మీ॥ పరుగు - 100 మార్కులు

అభ్యర్థులు ఈ దిగువ అంశములలో ఏదో ఒక అంశమును ఎంపిక చేసికొని దరఖాస్తు లో పూరింపవలెను పరీక్షరోజున ఈ అంశము మార్చబడదు.

IV. లాంగ్ జంప్/ హైజంప్ - 100 మార్కులు

IV. లాంగ్ జంప్/ హైజంప్ - 100 మార్కులు

### బి) ఒక గేమ్ నందు ప్రతిభాసామర్థ్యముల పరీక్ష : 100 మార్కులు

క్రింది జాబితా నుండి అభ్యర్థి ఎంచుకున్న ఒక గేమ్ నందు పరీక్ష నిర్వహించబడును.

1. బాల్ బాడ్మింటన్
2. బాస్కెట్ బాల్
3. క్రికెట్
4 ఫుట్‌బాల్
5. హ్యాండ్ బాల్
6. హాకీ
7. కబడ్డీ
8. ఖోఖో
9. షటిల్ బాడ్మింటన్
10. టెన్నిస్
11. వాలీబాల్

**గమనిక :** అభ్యర్థులు పైన పేర్కొన్న గేమ్స్‌లో ఏదైనా ఒక గేమ్‌ను దరఖాస్తులో తెలియపరచని సదరు అభ్యర్థుల 100 మార్కులు గల గేమ్ పరీక్షలో పాల్గొనటానికి అనర్హులు. కాబట్టి అభ్యర్థులు ఏదైనా ఒక గేమ్‌ను ఎన్నుకొని తమ దరఖాస్తులో ఆగేమ్‌ను తెలుపవలెను పరీక్ష రోజున గేమ్‌ను మార్చుకొనటానికి వీలులేదు.

**హెచ్చరిక :** హృద్రోగము లేదా యితరత్రా తీవ్రమైన రోగములు గలవారు ప్రవేశ పరీక్షకు అనర్హులు. గర్భమునందలి అండమునకు/శిశువునకు ప్రమాదము జరిగే అవకాశమున్నది కావున గర్భిణీ స్త్రీలు యీ కఠినమైన శరీర దారుఢ్య పరీక్షలకు హాజరుకాకూడదని సలహా. .

**IV.** ప్రవేశ పరీక్షరోజున ధృవ పత్రముల పరిశీలన **:**

అభ్యర్థులు ప్రవేశపరీక్ష రోజున యీక్రింది ఒరిజినల్ సర్టిఫికేట్స్‌ను తప్పని సరిగ తూపించవలెను.

1) క్రీడారంగంలో అభ్యర్థులు గెలుచుకొన్న ఉన్నత స్థాయి ప్రమాణపత్రములు.

2) **UGDPED/NIS/YOGA/SPORTS MANAGEMENT/SPORTS SCIENCES/SPORTS JOURNALISM/ OLYMPIC EDUCATION/BASIC COURSES IN ADVANTURE SPORTS -** రంగాలలో ఉత్తీర్ణతను సాధించిన ధృవీకరణపత్రాలు.

3) **N.C.C** సర్టిఫికెట్స్

4) రక్షణ దళముల ఉద్యోగస్తుల పిల్లలు / **Childern of Armed persons**

5) హాల్‌టికెట్ ఫోటోస్టాట్‌కాపీతో పాటు పైనపేర్కొనబడిన సర్టిఫికెట్స్‌కు **Attested Photostat Copies** తీసుకునిరావలెను.

**V. PECET-2013 కై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయు విధానము :**

1). దరఖాస్తు అన్ని వివరములతో పూర్తిగ నింపి ఆన్‌లైన్ పద్ధతి ద్వారానే పంపవలెను. దరఖాస్తును నింపటానికి చివరిపేజీలోని సూచనలు చూడగలరు.

2) ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేయటానికి దరఖాస్తు మరియు రిజిస్ట్రేషన్ రుసుమును ఆం.ప్ర లోని ఆన్‌లైన్/మీసేవ/ఈ సేవా కేంద్రములలో జమచేయవచ్చును. అభ్యర్థులు తమ డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా రిజిస్ట్రేషన్ రుసుము జమచేసుకొనవచ్చును.

3) ఆన్‌లైన్ దరఖాస్తు మరియు రిజిస్ట్రేషన్‌కై రుసుము రూ.350/-

**<u>గమనిక:</u>** చివరి రోజువరకు వేచియుండక, ముందుగానే దరఖాస్తురుసుము చెల్లించి దరఖాస్తును ఆన్‌లైన్‌లో పంపించగలరు.

4) ఈ క్రింద తెలుపబడిన వెబ్‌సైట్ నుండి హాల్ టికెట్‌ను **Download** చేసుకొనవచ్చును. పరీక్ష తేదీలు, హాల్‌టికెట్ వివరములకై వెబ్‌సెట్. **www.appecet.org / http://nagarjunauniversity.ac.in** ను దర్శించండి. అభ్యర్థులకు హాల్‌టికెట్టు పోస్టు ద్వారా తమ అడ్రసులకు పంపించబడదు.

**VI. PECET-2013 అర్హతకై కావలసిన మార్కులు :**

1) శారీరక ధారుడ్యప్రావీణ్య పరీక్ష 400 మార్కులు, అభ్యర్థి ఎంపికచేసుకొన్న గేమ్ లో ప్రతిభాసామర్థ్య పరీక్ష 100 మార్కులు కలిపి మొత్తం 500 మార్కులకు గాను (ప్రోత్సాహక మార్కులు మినహా) **PECET-2013** అర్హత సరాసరి 30% (చాలును) షెడ్యుల్డు కులాల/జాతుల వారికి యీనిబంధన వర్తించదు.

2) ఈ పరీక్షలకు సంబంధించిన మార్కులు తిరిగి కూడటములు, వ్యక్తిగతముగా ఫలితములను తనిఖీలు చేయు అవకాశము లేదు.

**VII. PECET-2013 ఫలితములు, అర్హుల జాబితా, ర్యాంకులు :**

1) **PECET-2013** లో ప్రవేశ అర్హత సాధించిన అభ్యర్థులందరు షెడ్యులుకులాలు/జాతుల వారి తో సహా, వారు సాధించిన మార్కులను, ఇన్‌సెన్‌టివ్ మార్కులతో కలిపి మెరిట్ ప్రకారం ర్యాంకులను యిచ్చి జాబితాను తయారు చేస్తారు.

2) మెరిట్ జాబితాను తయారు చేసి ర్యాంకులు కేటాయించే ప్రక్రియ లో ఒకరుకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు అవే మార్కులు వచ్చిన దిగువన ఉదాహరించిన అంశములను పరిగణనలోకి తీసికొని ర్యాంకులను యివ్వడం జరుగుతుంది.

I) శారీరక ధారుఢ్యప్రావీణ్యతలలో సాధించిన మార్కులకు మొదటి ప్రాధాన్యత

II) Tie ఏర్పడినచో గేమ్‌లో వచ్చిన మార్కులను పరిగణనలోకి తీసుకొనుట జరుగును.

III) అప్పటికీ సమస్య పరిష్కారం కాకుంటే వయస్సును పరిగణనలోకి తీసికొని ఎక్కువ వయస్సు ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వటంజరుగుతుంది.

IV) అప్పటికీ సమస్య పరిష్కారం కాకుంటే కామన్ ర్యాంకు ఇవ్వటం జరుగుతుంది. అడ్మిషన్ సమయంలో అర్హత పరీక్షలో వచ్చిన మార్కులను పరిగణలోకి తీసుకొనబడును.

## VIII. ర్యాంకు పత్రము :

ఫలితములను ప్రకటించిన తరువాత ర్యాంకు పత్రములు వెబ్‌సైట్‌లో పొందుపరచబడును. అభ్యర్థులు తమ ర్యాంకు పత్రములను వెబ్‌సైట్ నుండి నేరుగా పొందవచ్చును / Download చేసికొనవచ్చును.

## IX. వ్యాయామ కళాశాలలు, రుసుము/ ఫీజులు వివరములు :

వ్యాయామ కళాశాలల చిరునామాలు, ఫోను నంబర్లు మొదలగు వివరములను Web Counselling ముందు వెబ్‌సైట్‌లో ఉంచుతారు. అభ్యర్థులు కళాశాలల యాజమాన్యంతో నేరుగా సంప్రదించి కళాశాలలో ఉన్న వసతులు, ఫీజులు యితర సౌకర్యముల గురించి స్వయంగా తెలిసికొన గలరు. అభ్యర్థులు కళాశాలల యాజమాన్యంతో మాట్లాడిన తర్వాతనే నిర్ణయంతీసికొని Web Counselling లో తమ ఎంపికను తెలియచేయుట మంచిది.

## X. ఇతర సూచనలు :

1). అర్హత సాధించిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో కౌన్సిలింగ్‌కు స్వయంగా హాజరు కావలెను. లేని యెడల సీటు పొందే ఆవకాశం చేజార్చుకుంటారు.

2). PECET-2013 సంబంధించి తమ న్యాయపరమైన చిక్కులకు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి, హైద్రాబాద్ మరియు కన్వీనర్ PECET-2013 వారు బాధ్యులు. ఈ వివాదములు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పరిధిలోకి మాత్రమే వచ్చును.

3) ప్రవేశ పరీక్షకు హాజరైనంత మాత్రమున కళాశాలలో ప్రవేశము లభించదు. ముందు చెప్పబడిన అంశముల ద్వారా అర్హత సాధించిన వారు మాత్రమే వ్యాయమ కళాశాలల్లో ప్రవేశమునకు అర్హులు. ప్రవేశ అర్హతకున్న నియమాలు వేరుగ ప్రకటించబడును.

4) ప్రవేశ అర్హతకు సంబంధించిన నియమములలో సందేహములున్నను స్పష్టతలేని సంధర్భమున్నను, అధ్యక్షుల వారిదే తుది నిర్ణయము.

## XI. కౌన్సిలింగ్ మరియు సీట్లు కేటాయించుట :

వెబ్ ఆధారిత పద్ధతి ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించబడును. కౌన్సిలింగ్ తేదీల వివరములు దినపత్రికల ద్వారా మరియు వెబ్‌సైట్ ద్వారా తెలియజేయబడును. అభ్యర్థులకు ఎటువంటి వర్తమానము పంపబడదు. కాబట్టి అభ్యర్థులు కౌన్సిలింగ్ తేదీలకు మరియు సహాయ కేంద్రముల జాబితాకై ప్రముఖ దిన పత్రికలలో ప్రకటనలు చూడవలెను. వ్యాయామ విద్యా కళాశాలల జాబితాను, ఏ కళాశాలలో ఏయే కోర్సులున్నవి, ఏ క్యాటగిరిలో ఎన్నేసి సీట్లు ఉన్నవి మొదలగు విషయములు కౌన్సిలింగ్ సమయములో తెలియచేయబడును.వెబ్ ఆధారిత కౌన్సిలింగ్ గురించిన ప్రత్యేక నియమావళిని వెబ్‌సైట్‌లో పొందుపరచటం జరుగుతుంది..

## XII. ఇన్‌సెన్‌టివ్ మార్కులు ప్రదానముచేయుపద్ధతి : 100 మార్కులు

అభ్యర్థులు దిగువన ఉదాహరించిన పోటీలలో పాల్గొని ఆపోటీలనిర్వాహకుల నుండి ధృవపత్రములను పొందిన యెడల. ఆయా పోటీ స్థాయిలకు అనుగుణంగా ఇన్‌సెన్‌టివ్ మార్కులు ఇవ్వబడును. ఈ ఇన్‌సెన్‌టివ్ మార్కులను PECET-2013 మార్కులకు అనగా III (A) మరియు III (B) లో సాధించిన మార్కులకు కలుపబడును.

| క్యాటగిరి | పోటీల స్థాయి | ధృవపత్రమును జారీచేయు అధికారి/ సంస్థ | ఇన్ సెన్‌టివ్ మార్కులు |
|---|---|---|---|
| 1 | అంతర్జాతీయ క్రీడా ఫెడరేషన్స్/ సంఘాలు/ స్పోర్ట్స్ అధారిటీ చే గుర్తించబడిన అంతర్జాతీయ పోటీలలో దేశం తరపున ప్రాతినిధ్యం | అంతర్జాతీయ క్రీడా ఫెడరేషన్స్/ సంఘాలు/ భారత ఒలంపిక్ అసోసి యేషన్ గుర్తించిన అఖిల భారత క్రీడా సంఘాలు/ ఫెడరేషన్స్ | 100 మార్కులు |
| 2 | పతకము/స్థానము జాతీయస్థాయి పోటీలు అంతర విశ్వవిద్యాలయ పోటీలు లేదా జాతీయస్థాయి పాఠశాలల పోటీలు | భారత ఒలింపిక్ సంఘము వారిచే గుర్తించబడిన అఖిల భారత క్రీడా ఫెడరేషన్/ అసోషియేషన్స్ (లేదా) భారత విశ్వ విద్యాలయముల సంఘము (లేదా)స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా | 1వ స్థానము 75 మార్కులు<br>2వ స్థానము 50 మార్కులు<br>3వ స్థానము 30 మార్కులు |
| 3 | జాతీయస్థాయి పోటీలలో పాల్గొనుట (లేదా) అంతర విశ్వవిద్యాలయ పోటీలలో పాల్గొనుట (లేదా) జాతీయస్థాయి పాఠశాలల పోటీలలో పాల్గొనుట | భారత ఒలింపిక్ సంఘముచే గుర్తింపు పొందిన అఖిల భారత క్రీడా సంఘాలు/ క్రీడా అసోసియేషన్స్ (లేదా) రాష్ట్ర అసోసియేషన్ (లేదా) విశ్వ విద్యాలయాలు (లేదా) భారత పాఠశాలల క్రీడా సంఘము | 25 మార్కులు |
| 4 | పతకము / స్థానము అంతర జిల్లాల పోటీలు (లేదా) రాష్ట్రస్థాయి పాఠశాలల పోటీలు | రాష్ట్ర క్రీడా సంఘాలు (లేదా) రాష్ట్ర పాఠశాలల క్రీడా సంఘము | 1వ స్థానము 20 మార్కులు<br>2వ స్థానము 15 మార్కులు<br>3వ స్థానము 10 మార్కులు |
| 5 | పతకము / స్థానము అంతర కళాశాలల పోటీలు (లేదా) అంతర కళాశాలల అంతర మండల పోటీలు | సంబంధిత విశ్వవిద్యాలయము | 1వ స్థానము 15 మార్కులు<br>2వ స్థానము 10 మార్కులు<br>3వ స్థానము 5 మార్కులు |
| 6 | సంవత్సరకాలపు **NIS** కోర్సు (లేదా) సంవత్సరకాల డిప్లొమ యోగా / స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్/ స్పోర్ట్స్ శాస్త్రము / స్పోర్ట్స్ జర్నలిజం/ ఒలింపిక్ ఎడ్యుకేషన్ (లేదా) యు.జి.డి.పి.ఎడ్ కోర్సు బేసిక్ కోర్సు ఇన్ అడ్వెంచర్ స్పోర్ట్స్ | **NSNIS** విశ్వవిద్యాలయము (లేదా) గుర్తింపు పొందిన సంస్థ | 5 మార్కులు |
| 7 | **NCC - C** సర్టిఫికెట్ యు.జి.డి.పి.ఎడ్ అభ్యర్థులకు మాత్రము **NCC - B** సర్టిఫికెట్ | డైరెక్టరు **NCC** ఆంధ్రప్రదేశ్ | 5 మార్కులు |

**గమనిక:**

1) అభ్యర్థులు PECETకు వచ్చునపుడు తప్పకుండా ఒరిజినల్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్‌ను పరిశీలన కై తమవెంట తీసుకు రావలెను. లేనియెడల ఇన్‌సెన్‌టివ్ మార్కులు కలుపబడవు. తప్పడు సర్టిఫికెట్స్ తెచ్చిన వారు న్యాయపరమైన చర్యలకు బాధ్యులు.

2) స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, భారత విశ్వవిద్యాలయాల సమాఖ్య గుర్తించిన క్రీడాంశములనే ఇన్‌సెన్‌టివ్ మార్కుల నిమిత్తం పరిగణనలోకి తీసుకొనబడును..

3) అభ్యర్థులు పాల్గొన్న ఉన్నత స్థాయి పోటీలలో ఒక్కొక్కటినీ మాత్రమే ఎంచి తగిన క్యాటగిరిలో ఇన్‌సెన్‌టివ్ మార్కులు ప్రదానం చేయుట జరుగుతుంది. ఇన్‌సెన్‌టివ్ మార్కులు పొందటానికి అభ్యర్థులు ఒక క్యాటగిరిలో మాత్రమే అర్హులు. రెండు లేదా అంతకు మించి క్యాటగిరిలలో అభ్యర్థులకు ఇన్‌సెన్‌టివ్ మార్కులు యివ్వబడవు.

4) జాతీయ క్రీడలను, సీనియర్ నేషనల్స్ , జూనియర్ నేషనల్స్ , సబ్ జూనియర్ నేషనల్స్ మరియు మినీ నేషనల్స్‌ను - జాతీయస్థాయి పోటీలుగా పరిగణించబడును.

**ప్రత్యేక గమనిక :** అంతర్జాతీయ ప్రాతినిధ్యము అనగా భారతదేశము తరపున ప్రాతినిధ్యమువహించి ఈ దిగువ నుదహరించిన పోటీలలో ఈ క్రింది క్రీడలలో పాల్గొనుట

1) ఒలింపిక్ క్రీడలు
2) ప్రపంచ దేశాల పోటీలు
3) ప్రపంచ విశ్వవిద్యాలయముల పోటీలు
4) ఆఫ్రో - ఆసియా దేశముల పోటీలు
5) ఆసి.యాక్రీడలు
6) ఆసియా జూనియర్ / సీనియర్ ఛాంపియన్ షిప్
7) కామన్ వెల్త్ క్రీడలు
8) కామన్ వెల్త్ ఛాంపియన్ షిప్స్
9) సౌత్ ఏషియన్ ఫెడరేషను క్రీడలు
10) ప్రపంచ పాఠశాలల క్రీడలు
11) ఆసియా దేశాల పాఠశాలల క్రీడలు
12) ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్ , డేవిస్‌కప్ , వింబుల్డన్ , యు.యస్/ ఫ్రెంచ్ / ఆస్ట్రేలియా ఒపెన్
13) ఆసియా పసిఫిక్ ఛాంపియన్‌షిప్

**గుర్తించబడిన క్రీడలు :**

1) ఫుట్ బాల్
2) హాకీ
3) వాలీబాల్
4) హ్యాండ్‌బాల్
5) బాస్కెట్ బాల్
6) టెన్నిస్
7) టెబుల్ టెన్నిస్
8) బాడ్మింటన్
9) కబడ్డీ
10) అథ్లెటిక్స్
11) ఈత
12) జిమ్నాస్టిక్స్
13) వెయిట్‌లిఫ్టింగ్
14) రెజ్లింగ్
15) బాక్సింగ్
16) సైక్లింగ్
17) రోయింగ్
18) షూటింగ్
19) ఫెన్సింగ్
20) రోలర్
21) సెయిలింగ్ / యాచింగ్
22) ఆర్చెరి
23) క్రికెట్
24) ఖో - ఖో
25) చెస్
26) జూడో
27) టేక్ వోన్డో
28) సాఫ్ట్‌బాల్